జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 80 | బుధవారం 13 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# జల.. భద్రం!

**మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు**

**కార్యాచరణతో అప్రమత్తంగా ఉండండి**

**ఉద్యోగులకు సెలవులు రద్దు..**

**అవసరమైతే బడులకు సెలవులివ్వండి**

**కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, ఆగస్టు 12(సందేశం టైమ్స్): తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాబోయే 72 గంటలపాటు అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముందస్తు కార్యాచరణపై రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తప్పిదాలకు తావు లేకుండా.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న మూడు రోజులు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని నిర్దేశించారు. ఆకస్మిక వరదలు వస్తే లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్లను సిద్ధం చేసి పెట్టుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌తోపాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండేందుకు వీలుగా టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వరదల సమయంలో రాకపోకలు లేకుండా చూడాలని సూచించారు. "పశువులు, మేకలు, గొర్రెల కాపర్లు తరచూ వరదల్లో చిక్కుకుపోతున్నారు. వారిని అప్రమత్తం చేయాలి. పశు నష్టం జరగకుండా చూడాలి" అని సూచించారు. అధిక వర్షపాతం నమోదయ్యే జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించాలని సీఎస్ రామకృష్ణారావుకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. "రెండు రోజుల్లో ఎంత వర్షపాతం వస్తుంది.. దానిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై మనకు మాన్యువల్స్ ఉన్నాయి. కానీ, వాతావరణ మార్పులతో రెండు గంటల్లోనే రెండు నెలల వర్షపాతం కురుస్తోంది. క్లౌడ్ బరస్ట్‌తో ఊహించనంత నష్టం వాటిల్లుతోంది. ఈ పరిస్థితులను ఎదుర్కొనే వ్యూహాలను సిద్ధం చేసుకోవాలి. ఊహించనంత వర్షపాతం కారణంగానే గతంలో ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రాణ నష్టంతోపాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. అటువంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కావడానికి వీల్లేదు" అని నిర్దేశించారు. ఒకవేళ, పిడుగుపాటుతో పశువులు, గొర్రెలు, మేకలు చనిపోతే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి బా?ధితులకు పరిహారం అందేలా చూడాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు

# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెరిగేలా సౌకర్యాలు కల్పించాలి**

**అటవీ జంతువుల దాడి బాధితులకు తక్షణ పరిహారమివ్వాలి**

**అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**



హైదరాబాద్, ఆగస్టు 12 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని, మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో ఉన్న అటవీ ప్రాంతాల్లోనే నదులు, జలపాతాలు ఉన్నందున ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెరిగేలా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో శ్రద్ధ వహించాలన్నారు.

# బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసిన బీఆర్ఎస్



హైదరాబాద్, ఆగస్ట్ 12:(సందేశం టైమ్స్) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

# ఓరుగల్లు.. అతలాకుతలం!



(సందేశం టైమ్స్): ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షంతో ఓరుగల్లు అతలాకుతలమైంది. అర్ధరాత్రి తర్వాత మొదలైన వానతో వరద ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాకపోకలు నిలిచిపోయి.. జనజీవనం స్తంభించింది. ఇళ్లలో నిత్యావసరాలు, సామగ్రి తడిసిపోయాయి. వరంగల్ నగరంలోని కాశికుంట వాంబే కాలనీలో ఇంట్లోకి చొచ్చుకువచ్చిన వరద నీటిలో మునిగి.. పసునూటి బుచ్చమ్మ అనే వృద్ధురాలు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి మొదలైన కుంభ వృష్టి సుమారు మూడు గంటల పాటు కొనసాగింది. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు చెరువుల్లా మారాయి. వరద అంతకంతకూ పెరిగిపోతుండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. అంతా ఇంటి డాబాలపైకి ఎక్కారు. గుడిసెలు, రేకుల ఇళ్లలోని వారు వరద మొదలవగానే ఇళ్లు విడిచి ఎత్తయిన ప్రాంతాలకు వెళ్లిపోయారు. సహాయక చర్యలు చేపట్టిన విపత్తు నిర్వహణ సిబ్బంది వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.


# 9 పార్టీలకు ఈసీ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 12(సందేశం టైమ్స్) లోక్‌సత్తాతోపాటు గుర్తింపు లేని 8 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదో తెలియజేయాలని ఆ పార్టీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు ఈ నెల 25 లోపు సమాధానం ఇవ్వడంతోపాటు సరైన ఆధారాలు సమర్పించాలని మంగళవారం జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఈసీ నోటీసులు అందుకున్న పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ (హైదరాబాద్), ఆల్ ఇండియా బీసీ ఓబీసీ పార్టీ (మేడ్చల్- మల్కాజ్‌గిరి), బీసీ భారతదేశం పార్టీ (హైదరాబాద్), భారత లేబర్ ప్రజా పార్టీ (భద్రాద్రి-కొత్తగూడెం), లోకసత్తా పార్టీ (హైదరాబాద్), మహాజన మండలి పార్టీ (హైదరాబాద్), నవ భారత్ నేషనల్ పార్టీ (మేడ్చల్- మల్కాజ్‌గిరి), తెలంగాణ ప్రగతి సమితి (మేడ్చల్- మల్కాజ్‌గిరి), తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ (మేడ్చల్- మల్కాజ్‌గిరి) ఉన్నాయి.

# తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి : బండి సంజయ్

ఢిల్లీ:(సందేశం టైమ్స్): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రావర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

# సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల కు ముఖ్య గమనిక




పత్రికా ప్రకటన తేది:12.08.2025.

సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల కు ముఖ్య గమనిక ..................

జిల్లా ఖజానా అధికారి కార్యాలయం(డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధి లోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజుర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి. ఓ) పరిది లలోని 75 సం. లు దాటిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫిజికల్ వెరిఫికేషన్(వ్యక్తిగత తనికి) చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఖజానా అధికారి కార్యాలయం (డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధిలోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజుర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి.ఓ.) కార్యాలయాలకు 75 సం. నిండిన పెన్షనర్లు ఆధార్,పాన్, పి.పి.ఓ. ఐ.డి. జిరాక్స్ లు మరియు ఒక్క పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో విధిగా హాజరవలసిందిగా జిల్లా ఖజానాధికారి ఎస్. రవి కుమార్ తెలిపారు. లేని యెడల ఈ నెల పెన్షన్ నిలుపుదల చేయవచ్చునని తెలియజేసినారు. కనుక సంబంధిత ప్రభుత్వ పెన్షనర్లు పై విషయాన్ని గమనించి సంబంధిత ట్రెజరీ కార్యాలయాలకు వెల్లి వీలైనంత త్వరగా స్పందించి హాజరు కావాలసినదిగా కోరనైనది.

ఉప సంచాలకులు
జిల్లా ఖజానా అధికారి
సూర్యాపేట.

9963782421



పత్రికా ప్రకటన తేది:12.08.2025.

సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల కు ముఖ్య గమనిక ..................

జిల్లా ఖజానా అధికారి కార్యాలయం(డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధి లోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజుర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి. ఓ) పరిది లలోని 75 సం. లు దాటిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫిజికల్ వెరిఫికేషన్(వ్యక్తిగత తనికి) చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఖజానా అధికారి కార్యాలయం (డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధిలోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజుర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి.ఓ.) కార్యాలయాలకు 75 సం. నిండిన పెన్షనర్లు ఆధార్,పాన్, పి.పి.ఓ. ఐ.డి. జిరాక్స్ లు మరియు ఒక్క పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో విధిగా హాజరవలసిందిగా జిల్లా ఖజానాధికారి ఎస్. రవి కుమార్ తెలిపారు. లేని యెడల ఈ నెల పెన్షన్ నిలుపుదల చేయవచ్చునని తెలియజేసినారు. కనుక సంబంధిత ప్రభుత్వ పెన్షనర్లు పై విషయాన్ని గమనించి సంబంధిత ట్రెజరీ కార్యాలయాలకు వెల్లి వీలైనంత త్వరగా స్పందించి హాజరు కావాలసినదిగా కోరనైనది.

ఉప సంచాలకులు
జిల్లా ఖజానా అధికారి
సూర్యాపేట.

9963782421

జిల్లా ఖజానా అధికారి కార్యాలయం(డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధి లోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజుర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి. ఓ) పరిది లలోని 75 సం. లు దాటిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫిజికల్ వెరిఫికేషన్(వ్యక్తిగత తనికి) చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఖజానా అధికారి కార్యాలయం (డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధిలోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజుర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి.ఓ.) కార్యాలయాలకు 75 సం. నిండిన పెన్షనర్లు ఆధార్,పాన్, పి.పి.ఓ. ఐ.డి. జిరాక్స్ లు మరియు ఒక్క పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో విధిగా హాజరవలసిందిగా జిల్లా ఖజానాధికారి ఎస్. రవి కుమార్ తెలిపారు. లేని యెడల ఈ నెల పెన్షన్ నిలుపుదల చేయవచ్చునని తెలియజేసినారు. కనుక సంబంధిత ప్రభుత్వ పెన్షనర్లు పై విషయాన్ని గమనించి సంబంధిత ట్రెజరీ కార్యాలయాలకు వెల్లి వీలైనంత త్వరగా స్పందించి హాజరు కావాలసినదిగా కోరనైనది. ఉప సంచాలకులు జిల్లా ఖజానా అధికారి సూర్యాపేట.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 12 ఆగస్టు: సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు రోటరీ క్లబ్ మంజీరా ,సంగారెడ్డి వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్తు పదార్థాల వినియోగముపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి డి.ఎస్.పి. శ్రీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడరాదని, మత్తు పదార్థాలపై ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత యువతరానిదేనని తెలిపినారు. మత్తు పదార్థాలు మెదడుపై మరియు నరాలపై ప్రభావము చూసి వ్యక్తి మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, యువత హిరాయిన్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశం అని, యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొంటే ప్రపంచంలో భారత దేశము త్వరితంగా అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉంటుందని తెలిపినారు. దేశానికి బలము మరియు బలహీనత యువతనేనని, మత్తు పదార్థాలు వినియోగించిన, అమ్మిన నేరమని వాటికి సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 100కు తెలియజేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన రాజు గౌడ్, తెలంగాణ రీజియన్ ఎం.సీ .హెచ్. చైర్మన్ మాట్లాడుతూ యువత రీడింగ్ మరియు కమ్యూనికేషన్స్ స్కిల్ పెంచుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడాలని, తాత్కాలిక ఆనందాలకు లోను గాకుండా ఉన్నత జీవనాన్ని కలిగి ఉండాలని తెలిపినారు. రోటరీ క్లబ్, స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ .పి లింగాగౌడ్ మాట్లాడుతూ యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనవసరమైన ఫోన్ కాల్స్ కు, మన ఫోన్లో వచ్చే లింకులకు రెస్పాండ్ కారాదని తెలిపినారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న భరోసా స్టేట్ కోఆర్డినేటర్ దేవలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్టం ద్వారా వారు శిక్షకు



అర్హులు అవుతారని, అటువంటి వారికి బెయిల్ కూడా లభించదని, భరోసా కేంద్రం ద్వారా లైంగిక వేధింపులకు గురైనటువంటి వారందరికీ అన్ని రకాల న్యాయ, ఆర్థిక మరియు మానసిక సహకారాన్ని భరోసా ద్వారా అందించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరియొక గౌరవ అతిథి డాక్టర్ రాజు గౌడ్, తెలంగాణ రీజియన్ ఎం. సి. హెచ్. చైర్మన్ మాట్లాడుతూ యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చే ఫోన్లకు రెస్పాండ్ కావద్దని, మన ఫోన్ లోకి వచ్చే ఏ.పీ.కే ఫైల్స్ ను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్,డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతి దేవి, డాక్టర్ వాణి, అధ్యాపకులు దేవేందర్ అరుణ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 12ఆగస్టు: సంగారెడ్డి జిల్లా జిహెచ్ఎంసి రామచంద్రాపురం పట్నంలో.. ఈరోజు%దీ=ా% పటాన్చెరువు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇన్చార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలు. జరుపుకున్నారు %దీ=ా% సీనియర్ నాయకులు%ూఖా% మండల అధ్యక్షులు అబ్బో అలీ ఖురేషి శాలువాలు పూలమాలతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహమ్మద్ కునాల్... అప్పల భాస్కర్ యాదవ్ . షకీల్. పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరిశీలన


## ఎన్.శంకర్, మండల విద్యాధికారి,





సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 12 ఆగస్టు: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని మంగళవారం రోజున ఆత్మకూర్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న విద్యాబోధనను పరిశీలించి, ఇంటర్నల్ మార్కుల కొరకు విద్యార్థులు వ్రాసినటువంటి రికార్డులను పరిశీలించడం జరిగిందని, ముందు ముందు జరగబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిరోజు ఉదయం 4 గంటలకు నిద్ర మేల్కొని, సబ్జెక్టు వారీగా అన్ని విషయాలు చదివి, అర్థం కాని విషయాలను వెంటనే తరగతిలో సబ్జెక్ట్ టీచర్స్ కు తెలిపి నివృత్తి చేసుకొని, వార్షిక పరీక్షల లో మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్.ఎం రామకోటయ్య, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# గాజులరామారంలో సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి 12 ఆగస్టు : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం సి పి ఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ ,సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను ఈనెల 20 నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారావు మహారాజ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ తెలిపారు. మంగళవారం సదాశివపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ లను సిపిఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు హైదరాబాద్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయన్నారు. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా సదాశివపేట కొండాపూర్ మునిపల్లి మండలాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుల లక్ష్మి, శివలీల బుజ్జమ్మ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టరేట్ లో ఏసీబీ సోదాలు..

# లంచం తీసుకుంటూ అడ్డంగా

## ు-బుక్కైన మహిళా ఉద్యోగి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 12ఆగస్టు: తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఏసీబీ. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది ఏసీబీ. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. లేటెస్ట్ గా ఆగస్టు 12న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు సోదాలు చేయగా ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది మహిళా ఉద్యోగి సుజాత. కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే పోన్ పే ద్వారా తీసుకుంది సుజాత. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ఫ్రీ నంబర్ను, వాట్సాప్ నంబర్ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు...

# కి. శే. చంద్రమ్మ శివారావు శెట్కార్ గారి 14వ వర్ధంతి పాల్గొన్న కుటుంబ సభ్యులు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 12ఆగస్టు సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గం, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ వ్యవసాయ క్షేత్రంలో, ఎంపీ గారి తల్లి కి. శే. చంద్రమ్మ శివారావు శెట్కార్ గారి 14వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి కి. శే. అమర్నాథ్ శెట్కార్, ఉమాదేవి సురేష్ కుమార్ శెట్కార్, మాలదేవి నాగేష్ శెట్కార్, సంగీత జీత్తు శెట్కార్, శ్రీదేవి కి. శే. రాజు శెట్కార్, డాక్టర్ విజయ్ కుమార్ శెట్కార్, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, యువనేత సాగర్ శెట్కార్, శివాని శెట్కార్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, రసీద్, నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, రూప్ షింగ్, %ూాజూ% డైరెక్టర్ బస్వారాజ్, మాజీ ఎంపీటీసీ మారుతీ, మాజీ సర్పంచ్ గంగాయ్యస్వామి, నారాయణ రెడ్డి, హోవప్ప పటేల్, కొండల్ రెడ్డి, అశోక్, సురేష్ షెట్, బక్షిరాం, రసీద్, సంజీవ్ రెడ్డి, విజయ్ స్వామి, కన్నయ్య, దత్తు, ఎకనాథ్ తదితరులు హాజరయ్యారు.



# సంపాదకీయం

## అగ్రరాజ్య ఆటలో భారత్ ఒడ్డున పడేనా

ఆదర్శాలు, ఆర్థిక ప్రయోజనాలు.. ఈ రెండిటినీ విడదీసి చూస్తే అసలు విషయాలు అర్థంకావు. ఆదర్శాలకు అనేక ముసుగులు ఉంటాయి. ఒక్కోదాన్ని తొలగించుకుంటూ వెళ్తే తప్ప అసలు ప్రయోజనాలను పసిగట్టలేం. ఆధిపత్యం చేజారిపోతున్నప్పుడు ముసుగులు తీసేసి ఎట్లా మాట్లాడుతారో తెలుసుకోవాలంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైపే చూడాలి! స్వేచ్ఛావాణిజ్యం గురించి ప్రపంచానికి ఒకనాడు అమెరికా చెప్పిన ఆదర్శాలు అన్నీఇన్నీ కావు. ఇప్పుడు అవన్నీ పక్కకుబెట్టి అసంబద్ధ ఏకపక్ష సుంకాలతో దేశాలను శాసించటం ట్రంప్‌కు ఒక విధానంగా మారిపోయింది. భారత్ వస్తువులపై 50 శాతం సుంకాలను విధించి తనది అసలుసిసలైన నయాసామ్రాజ్యవాద పోకడగా నిరూపించుకున్నారు. దీన్ని ఎదుర్కోటానికి మోదీ ప్రభుత్వం కిందామీదా పడుతోంది. విదేశాంగ విధానానికి సంబంధించి ఇటీవల కాలంలో ఎన్నడూ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.%గడచిన 25 ఏళ్లుగా అమెరికా అండను పొందటమే ప్రధానంగా భారత విదేశాంగ విధానం రూపుదిద్దుకుంది. ఆర్థికంగా, సాంకేతికంగా, సైనికశక్తి పరంగా అనూహ్యవేగంతో దూసుకుపోతున్న చైనాను నిలువరించటానికి అమెరికాకు భారత్ కావాల్సి వచ్చింది. దక్షిణాసియాలో సైతం పెరిగిపోతున్న చైనా ప్రాధాన్యాన్ని నిలువరించటానికి అన్నిరంగాల్లో అమెరికాతో ఇచ్చిపుచ్చుకోవటం భారత్‌కూ వ్యూహాత్మక అవసరమైంది. నిజానికి ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆ అవసరం భారత్‌కు ఇంకా ఎక్కువైంది. కానీ పరిస్థితులు భిన్నంగా, అనూహ్యంగా మారిపోతున్నాయి. ఆపరేషన్ సిందూర్ సాఫల్య, వైఫల్యాలపై రక్షణ వ్యవహారాల నిపుణులు లోతైన విశ్లేషణలు చేస్తున్నారు. పాకిస్థాన్ ఆయుధ సంపత్తిలో చైనా పాత్ర అందరికీ తెలుసు. కానీ పాక్ యుద్ధతంత్రమూ, దాని అమలూ కూడా చైనా కనుసన్నల్లో నడుస్తోందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సందర్భంగా స్పష్టమైంది. యుద్ధం అన్న తర్వాత నష్టాలు ఉంటాయి. అయితే ఆ నష్టాలు సమానంగానో, ఊహించని రీతిలో కాస్త ఎక్కువగానో ఉంటే సమస్యలు మొదలవుతాయి. చైనా వ్యూహాత్మక మద్దతుతో సాగిన యుద్ధంవల్లే అవి వస్తే మన భవిష్యత్తు అడుగులను తీవ్రంగా ప్రభావితం చేసేవిగా ఉంటాయి. భారత్ చుట్టూ చక్రబంధంలా చైనా మారిపోయిన కఠోర పరిస్థితుల్లో ట్రంప్ చర్యలు ఎంత అవమానకరంగా అనిపించినా తాడోపేడో తేల్చుకోటానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. రష్యాతో మైత్రీనీ, చమురు కొనుగోళ్లనూ వదులుకోబోమని ఒకవంక చెబుతూనే మరోవైపు చైనాతో కూడా సామరస్యంగా వ్యవహరించటానికే మొగ్గుచూపుతున్నట్లు సంకేతాలు ఇస్తోంది. అందుకే ప్రధాని మోదీ ఈ నెలాఖరులో చైనాలో పర్యటించబోతున్నారు. తమకు ప్రత్యామ్నాయ మార్గాలు కూడా ఉన్నాయని చెప్పటమే భారత్ తక్షణ లక్ష్యంగా కనపడుతోంది.ఒకటి మాత్రం నిజం. చైనా, భారత్, రష్యాలు ఆర్థికంగా సహకరించుకుంటే ట్రంప్ అంచనాలన్నీ తారుమారవుతాయి. అమెరికా ఆర్థిక, సైనిక ఆధిపత్యం మరింత దిగజారుతుంది. అమెరికాకు 75 ఏళ్లల్లో ఎన్నడూ చూడని సవాళ్లు ఎదురవుతాయి. ఇదే జరిగితే యూరప్ దేశాలు అమెరికాకు తానాతందాన అనే పరిస్థితి నుంచి బయటపడొచ్చు. లాటిన్ అమెరికాలో కూడా అమెరికా ఆధిపత్యానికి గండిపడుతుంది. ఇప్పటికే బ్రెజిల్ అమెరికాపై చాలా కోపంగా ఉంది. అమెరికాను ఆధిపత్యధోరణుల కట్టడి చేయటానికి చైనా, భారత్‌లు సమష్టిగా అడుగులు వేస్తే చరిత్ర కొత్త మలుపుతిరుతుంది. ఆ మలుపు అంత సులభం కాదు. అభిలాషతో అన్నీ జరగవు. రెండు దేశాల మధ్య ఇప్పటిదాకా జరిగిన పరిణామాలు, పోటీలు, వివాదాలే అందుకు కారణం.భారత%-%చైనా మధ్య వివాదాలు ఈనాటివి కావు. ఆసియాలో ఆధిపత్యం, నాయకత్వ పాత్రపై రెండు దేశాల మధ్య పెనుగులాటలు 1950ల నుంచే మొదలయ్యాయి. బ్రిటిష్ వలసపాలకులు నిర్ణయించిన సరిహద్దులను అంగీకరించబోమని చైనా, వాటిని యథాతథంగా కొనసాగించాలని భారత్ పట్టుబట్టటంతోనే వివాదం మొదలైంది. 1950ల నాటికే అక్సాయిచిన్ ప్రాంతం చైనా నియంత్రణలో ఉంది. ఉపగ్రహచిత్రాల్లేని ఆ రోజుల్లో అక్సాయిచిన్‌లో జనసంచారం, సైనికుల కదలికల గురించి తెలుసుకునే అవకాశమే లేదు. అందుకే ఆ నియంత్రణ గురించి భారత్‌కు చాలా ఆలస్యంగా తెలిసింది. 1951లో టిబెట్‌ను చైనా స్వాధీనం చేసుకున్న నాటి నుంచే చైనా కదలికలను సునిశితంగా పరిశీలించటం ఎంతోకొంత మొదలైంది. అక్సాయిచిన్ ఎడారి ప్రాంతం. లద్దాఖ్ మహారాజు 1865లో దాన్ని స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. అంతకుముందు బ్రిటిషు సైన్యం చేతుల్లో సిక్కు రాజ్యం (1846) ఓడిపోయింది. ఆ తర్వాత లద్దాఖ్‌ను లాంఛనంగా స్థానిక మహారాజాకు అప్పగించారు. లద్దాఖ్ తూర్పు ప్రాంతమైన అక్సాయిచిన్‌కు సంబంధించి సరిహద్దులేవీ అప్పటికి స్పష్టంగా లేవు. అక్సాయిన్ ఎడారికి ఇవతల ఉన్న కారాకోరం పర్వతాలనే లద్దాఖ్‌కు తూర్పు సరిహద్దుగా భావించేవారు. కానీ 1865లో లద్దాఖ్ మహారాజు సర్వే జరిపించి ఈశాన్యంలో పర్వతాలకు అవతలున్న అక్సాయిచిన్ ఎడారి ప్రాంతాన్ని కూడా లద్దాఖ్‌లో కలిపి సర్వేపటాన్ని సిద్ధంచేశారు. సర్వేయర్ జాన్సన్‌కు లంచమిచ్చి పటాన్ని అలా తయారుచేశారన్న ఆరోపణలు అప్పుడే వచ్చాయి. బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం జాన్సన్‌ను ఉద్యోగం నుంచి తొలగించింది. సరిహద్దును విస్తరించటం బ్రిటిష్ ఇండియా ప్రభుత్వానికి అప్పట్లో ఇష్టంలేదు. జాన్సన్‌కు లద్దాఖ్ మహారాజు తర్వాతి కాలంలో ప్రధానమంత్రి పదవిని కట్టబెట్టారు. రష్యా సామ్రాజ్య విస్తరణను దృష్టిలో పెట్టుకుని కారాకోరం పర్వతశ్రేణిని సరిహద్దుగా నిర్ణయిస్తే బాగుంటుందని భావించిన బ్రిటిషు పాలకులు ఆ మేరకు మాకార్ట్నీ మక్డొనాల్డ్ పేరిట 1890ల్లో సర్వేపటాన్ని తయారుచేసి చైనాకు పంపారు.

# రాబోయే మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**ప్రాణం నష్టం, పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు 6281492368**
**అధికారులకు సెలవులు రద్దు**
**మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి...**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**






(సందేశం టైమ్స్):రాబోయే మూడు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తగా జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం, పశు నష్టం అదేవిధంగా ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు ఏర్పాట్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులు ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై వెబ్ క్స్ ద్వారా జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 13 నుండి 15 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రధాన కార్యదర్శిలు, ముఖ్యమైన అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో సమావేశం నిర్వహించారని తెలిపారు. అధికారులందరికీ రాబోయే మూడు రోజులు పాటు సెలవులు రద్దు చేస్తామని అందరూ కార్యస్థానంలోనే ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టం,పశు నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటల పాటు అందుబాటులు ఉండేటట్లు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎవరికైనా సహాయం కావాలంటే 6281492368 కి ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే సహాయక చర్యలు చేపడతామని ప్రజలకు సూచించారు.జిల్లా స్థాయిలో మూడు బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు,డివిజన్ స్థాయిలో,మండల స్థాయిలో ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షం సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న ప్రజలను వారి బంధువులు ఎంటకి తరలించాలని అదేవిధంగా లోటత్తు ప్రాంతాలు ఉన్న ప్రజలను వేరే ఇంటికి తరలించాలని ఆదేశించారు. మున్సిపాల్టీ లలో ముందస్తు జాగ్రత్తగా బృంధాలు, వాహనాలు, సామాగ్రి ఏర్పాట్లుచేసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో మున్సిపాలిటీలలో ప్రజల కొరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ కార్యాలయం గుర్తించాలని అన్నారు. రోడ్లపై కల్వర్ట్ లు, బ్రిడ్జిలు, కాజ్వేలు వద్ద నీరు ఆగకుండా ముందస్తుగా చెత్తను తొలగించాలని ఒకవేళ వర్షాల వల్ల రోడ్లపై బ్రిడ్జిలపై వర్షం ప్రవహిస్తే అక్కడ వాహనాలు దారులను వెళ్లకుండా నియంత్రించాలని ఆదేశించారు.రోడ్ల నిర్మాణం కొరకు ఏమైనా గుంటలు తీస్తే ప్రజలకి తెలియజేసేలా ఎర్ర జెండాలు, రేడియం స్టికర్ ద్వారా సూచించాలని ఆదేశించారు.జాతీయ రహదారులు పై నీరు ఆగకుండా చూడాలని, అధికారులు ప్రత్యేక బృంధాలు, ఏర్పాట్లు చేసుకొని వాహనదారులకి ఏమైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే సరీ చేయాలని సూచించారు.విద్యుత్ శాఖ అధికారులు నిరంతరంగా సరఫరా చేయాలని విద్యుత్ కేబుల్ లైన్లో తెగిపడిన వెంటనే చేయాలని ఆదేశించారు.చెరువులు నిండుగా ఉన్నాయని అక్కడికి ప్రజలను వెళ్లకుండా, అలాగే చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని గజ ఈతగాలను సిద్ధం చేయాలని తెలిపారు.రైతులు రాబోయే మూడు రోజులు పొలాలకి వెళ్లకుండా చూడాలని, అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇల్లు కట్టేవద్దే రేకులు వేసుకొని ఉండకుండా వేరే ఇంటిలోకి వెళ్లాలని, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ముందు డ్రైనేజి మూసివేశారని అక్కడ క్లీన్ చేసి నీరు ప్రవహించేలా చూడాలని ఆదేశించారు.

హెల్త్ %ం% మెడికల్ అధికారులు గ్రామ స్థాయినుండి జిల్లా హాస్పిటల్ వరకు అందరు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది ద్వారా రాబోయే 15 రోజులు ప్రసూతి అయ్యే వారి వివరాలను సేకరించి పి హెచ్ సీ, ఏరియా హాస్పిటల్, జి జి హెచ్ నందు ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మండలాల ప్రత్యేక అధికారులు రాబోయే మూడు రోజులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, హెల్త్ %ం% మెడికల్, పశు సంవర్ధన శాఖ, వ్యవసాయ శాఖ, ఆర్ %ం% బి, ఇరిగేషన్ అధికారులను సమన్వయము చేసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.

ఈ సమావేశం లో ఆర్డీఓ వేణుమాధవ్, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టె కాలేందుకూ వివక్షే




ఆగస్టు 12(సందేశం టైమ్స్): దళితుల ఉన్నతే తమ లక్ష్యమని నేతలు నిత్యం వల్లెవేయడం పరిపాటి. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా దళితుల బతుకులు మాత్రం మారడం లేదు. దళితుల కోసం అంత చేశాం..ఇంత చేశామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలకు వారికి కనీస అవసరాలు సమకూర్చేందుకు చొరవ చూపడం లేదు. 75 ఏళ్ల భారత స్వాతంత్ర్య దేశంలో నేటికీ దళితుల ఆఖరి మజిలీకీ అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి. కట్టె కాలేందుకూ వివక్షను ఎదుర్కొంటున్నారు. రామచంద్రపురం నియోజక వర్గం లో సుమారు 80 వరకు దళితుల శ్మాశాన వాటికలు ఉన్నాయి. వాటికి నేటికీ రోడ్డు సదుపాయం లేదు. దీంతో ఎవరైనా మరణిస్తే పొలం గట్ల మీద, పంట చేలలోను మట్టిలోనూ నడుచుకుంటూ వెళ్లి దహన సంస్కారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. మృతి చెందిన వ్యక్తికి దహన సంస్కారాలు చేయాలంటే దళితులు ఎన్నో వ్యయ, ప్రయాసలకు గురౌతున్నారు. నేటికీ అనేక శ్మశాన వాటికలకు కనీసం రోడ్డు సదుపాయం లేదు. వర్షాకాలం అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. శ్మశాన వాటికలో దహనసంస్కారం చేయాలంటే నానా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. రామచంద్రపురం మండలంలో 50 వరకు శ్మశాన వాటికలు ఉండగా కె.గంగవరం మండలంలో 30, కాజులూరు మండలంలో 25 వరకూ ఉన్నాయి. నేటికీ వీటికి రోడ్డు మార్గాలను ఏర్పాటు చేసిన పరిస్థితి లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఉన్నత వర్గాల శ్మశాన వాటికల్లో సకల సదుపా యాలు కల్పించేందుకు పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. మండలంలోని వెంకటాయపాలెంలోనే పరిస్థితి పరిశీలిస్తే ఉన్నత వర్గాల శ్మశాన వాటికకు అన్ని హంగులు ఉన్నాయి. దాని ఎదురుగా ఉన్న దళితుల శ్మశాన వాటిక కనీసం కూర్చునేందుకు కానీ, వర్షం వస్తే నిలిచేందుకు అవకాశం లేదు. హామీలకే పరిమితం దళితుల శ్మశాన వాటికలను ఆధునీకరిస్తామని ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు హామీలను గుప్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక అవే రాజకీయ పార్టీల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు అవి హామీలు మాత్రమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పాలకపక్షాలు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చకపోవడంతో దళితుల శ్మశాన వాటికల్లో ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. ఇప్పటికైనా దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేసి శ్మశాన వాటికలకు కనీస సదుపాయాలు కల్పించాలని దళితులు కోరుతున్నారు. సబ్‌ప్లాన్ నిధులతో దళితుల శ్మశానాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. కాని ఈ నిధులను పక్కదారి పట్టించడంతో ఎక్కడ సమస్యలకు అక్కడే తాండవిస్తున్నాయి.

# రెగ్యులర్ ఉపాధ్యాయుడ్ని నియమించాలి



గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 12(సందేశం టైమ్స్) మండలంలోని దుడ్డుఖల్లు పంచాయతీ కొత్తవలస గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడ్ని తక్షణమే నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు పాఠశాల ముందు యువజన నాయకులు నిమ్మక ఉదరు కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థుల విద్యా ప్రగతి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పాఠశాలలో నాలుగో తరగతి వరకు తరగతులు కొనసాగించాలని, ఐదో తరగతికి అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. తమ గ్రామానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థులు ప్రతిరోజూ రెండు కిలోమీటర్లు నడిచి పక్క గ్రామమైన దుడ్డుఖల్లుకు వెళ్ళి చదువుకోవాల్సి వస్తోందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనలో మాజీ సర్పంచ్ నిమ్మక కంశాలమ్మ, కద్రక రాంబాబు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్లాట్‌ఫారంపైకి దూసుకువెళ్లిన బస్సు



విశాఖపట్నం (మహారాణిపేట),ఆగస్టు 12(టుడే విదుర): విశాఖపట్నం ద్వారకా బస్ కాంప్లెక్స్‌లో సోమవారం సాయంత్రం ఓ బస్సు బీభత్సం సృష్టించింది. ప్లాట్‌ఫారంపైకి దూసుకువెళ్లి ఒక మహిళను ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరికి స్వల్ప గాయాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. టూటౌన్ ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. శ్రీకాకుళం నుంచి ఆర్టీసీ అద్దె బస్సు ద్వారకా బస్‌స్టేషన్‌కు చేరుకుంది. ప్రయాణికులను దింపిన తర్వాత డ్రైవర్ చంద్రరావు బస్సును శ్రీకాకుళం ప్లాట్‌ఫారంపై పెట్టేందుకు సిద్ధమయ్యాడు. అయితే బస్సు అపరిమిత వేగంతో 25 నంబర్ ప్లాట్‌ఫారంపై నుంచి ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతంలోకి దూసుకుపోయి పిల్లర్ వద్ద వెనక్కి తిరిగి నిలబడి ఉన్న విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ(45) అనే మహిళను ఢీకొంది. బస్సుకు, పిల్లర్‌కు మధ్య నలిగిపోవడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటనలో కోరాపుట్‌కు చెందిన రంజాన్ వల్లీ (22)కి స్వల్పగాయాలయ్యాయి. వైద్యం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

# ఏలేరు నీటితో వీధులన్నీ జలమయం



-పిఠాపురం ఆగస్టు 12(సందేశం టైమ్స్):పంట పొలాలకు ఏలేరు ఎగువ కాలువ నుంచి ఖరీఫ్, రబీ సీజన్లలో నీటిని విడుదల చేస్తారు. ఒక ప్రక్క నీరు ప్రవహించే కాలువలపై వంతెన నిర్మాణం జరుగుతోంది. మరోపక్క ఆయా పంట కాలువల్లో పూడిక, గుర్రపు డెక్క పేరుకుపోవడంతో కాలువలో నీటితో పట్టణంలోని రజక వీధి, చిట్టోడితోట తదితర వీధులన్నీ జలమయం అవుతున్నాయి. వీధుల్లోని వాడకం నీరు డ్రైనేజీల ద్వారా ఏలేరు కాలువలో కలుసోంది. దీంతో ఏలేరులో నీరు నిండుగా వచ్చిన సమయంలో డ్రైనేజీల్లో నీరు వెనక్కి వచ్చి వీధులు జలమయం అవుతున్నాయి. వర్షాలతో కాలువ ఉధతంగా ప్రవహించినా ఈ సమస్య తలెత్తుతోంది. దీనికితోడు వీధుల్లో మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం, శానిటేషన్ సక్రమంగా నిర్వహించకపోవడం, కాలువలో సీల్టు తీయకపోవడంతో వాడకం నీరు ముందుకు ప్రవహించడం లేదు. ఏలేరు కాలువ పక్కనే ఉండడంతో ఈ సమస్యతో ఆ ప్రాంత వాసులకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. కాలువ నుంచి పొలాలకు వెళ్లాల్సిన ఏలేరు నీరు ఇళ్ళ ముందు రోజుల కొద్దీ నిలిచిపోవడంతో క్రిమికిటకాలకు అవాసంగా మారడంతో తాము అనారోగ్యం పాలు కావాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లన్నీ జలమయం కావడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. నీరు కిందకి పోయే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కన్వీనర్ కుంచె చిన్న, కోనేటి రాజు డిమాండ్ చేశారు. అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్య మీద వినతి పత్రాలు ఇచ్చినా స్పందించడం లేదన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



కడప అర్బన్ ఆగస్టు 12(సందేశం టైమ్స్) నగర శివారులోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఇద్దరు మృతిచెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆళ్లగడ్డలోని బాలాజీ నగర్‌కు చెందిన దూదేకుల హుస్సేనమ్మ, లింగం దిన్నెకు చెందిన ఉదరు కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కారులో అరుణాచలానికి వెళ్లి అక్కడ గిరి ప్రదక్షణ ముగించుకుని తిరిగి సొంతూరికి బయలు దేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు తెల్లవారుజామున కడప నగర శివారులోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల వద్ద రాగానే ఫ్లైయాష్ తీసుకువెళుతున్న భారీ ట్యాంకర్ లారీ ఢకొరెది. ప్రమాదంలో ఆళ్లగడ్డ బాలాజీ నగర్ కు చెందిన దూదేకుల హుస్సేనమ్మ(53) ఇదే ప్రాంతంలోని లింగం దిన్నెకు చెందిన ఉదరు కుమార్ రెడ్డి (32) అక్కడక్కడే మృతి చెందారు. లాలు, షర్మిల, రాజా దస్తగిరి, క్రియాన్స్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. హుస్సేనమ్మ, ఉదరు కుమార్‌రెడ్డి మృతదేహాలను కడప రిమ్స్‌లోని మార్చురీకి తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# బియ్యానికి బదులు డబ్బులు!



ఆగస్టు 12(సందేశం టైమ్స్):నగరంలో కొంతమంది రేషన్ డీలర్లు కార్డుదారులకు బియ్యం ఇవ్వడం లేదు. అందుకు బదులు డబ్బులు (కిలోకు రూ.12 నుంచి రూ.14) ఇస్తున్నారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే...'ఇది మీ డిపో కాదు, మీ కార్డుతో మ్యాపింగ్ అయిన డిపో ఫలానా వీధిలో ఉంది. అక్కడకు వెళ్లి తీసుకోండి' అంటూ బెదిరిస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేలో బట్టబయలు చేసింది.రేషన్ డిపోల్లో సరకుల పంపిణీ ప్రారంభించి మూడు నెలలైంది. జూన్ నుంచి డిపోల వద్దే కార్డుదారులకు బియ్యం, పంచదార అందజేస్తున్నారు. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు (ఎండీయూ) రద్దు నేపథ్యంలో కార్డుదారుల పట్ల డీలర్లు ఏ విధంగా వ్యవహరిస్తున్నరో తెలుసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సరకుల పంపిణీ, తూకం వంటి అంశాలపై ఐవీఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) ద్వారా సర్వే చేసింది. కార్డుదారుల పట్ల డీలర్లు మర్యాదగా ఉంటున్నారా?, సరకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా?, సరకులు నాణ్యంగా ఉంటున్నాయా?, ఏమైనా ప్రలోభాలకు గురిచేస్తున్నారా?...తదితర ప్రశ్నలు వేసి సమాధానం రాబడుతున్నారు. జూలై నెలకు సంబంధించి ఐవీఆర్ఎస్ సర్వే వివరాల ప్రకారం నగరంలో చాలాచోట్ల ముఖ్యంగా గాజువాక, కంచరపాలెం, ఎన్ఏడీ, గోపాలపట్నం, వన్‌టౌన్, ఆరిలోవ, తదితరచోట్ల వేలిముద్ర వేయించుకుంటున్నారు కానీ బియ్యం ఇవ్వడం లేదని, అందుకు బదులు కిలోకు రూ.12 నుంచి రూ.14 వరకూ ఇస్తున్నారని కార్డుదారులు వివరించారు. తమకు డబ్బులు వద్దు, బియ్యం కావాలని అడిగితే...ఇది మీ డిపో కాదని, ఫలానా వీధిలో మీ కార్డుతో మ్యాపింగ్ అయిన డిపో ఉందని చెబుతున్నారని పలువురు ఫిర్యాదు చేశారు.విశాఖ జిల్లాలో 600కుపైగా డిపోల ద్వారా ఐదు లక్షల మంది కార్డుదారులకు ప్రతి నెలా ఎనిమిది వేల టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే ఎండీయూల హయాంలో మాదిరిగానే కొందరు రేషన్ డీలర్లు కూడా బియ్యం పక్కదారి పట్టిస్తున్నారని ఈ సర్వేలో వెల్లడైంది. దీనికి సంబంధించి పౌర సరఫరాల శాఖ కమిషనరేట్ నుంచి జిల్లాకు సమాచారం వచ్చింది. ఆయా డీలర్లకు జిల్లా పౌర సరఫరాల శాఖ గత నెలాఖరున నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. నోటీసుల మేరకు డీలర్లు వివరణ ఇచ్చారని తెలిసింది. ఈ క్రమంలో ఆగస్టు నెల ఒకటో తేదీ నుంచి సరకుల పంపిణీ ప్రారంభం కావడంతో పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి డిపోలను తనిఖీ చేస్తున్నారు. అక్కడకు వచ్చిన కార్డుదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. కార్డుదారుల పట్ల మర్యాదగా ఉండాలని, వేలిముద్ర వేసిన తరువాత బియ్యం మాత్రమే ఇవ్వాలని...సొమ్ములు అందజేసే ప్రక్రియ చేపడితే చర్యలు తీసుకుంటామని డీలర్లకు హెచ్చరిస్తున్నారు. ఈ నెలలో పంపిణీ పూర్తయిన తరువాత ప్రభుత్వం చేపట్టే ఐవీఆర్ఎస్ సర్వేలో కార్డుదారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# జ్వరాల విజృంభణ



## జ్వరాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గిరిజనులు

## చినకోనేలలో అధిక సంఖ్యలో జ్వర పీడితులు

అనంతగిరి,ఆగస్టు 12(సందేశం టైమ్స్) మండలంలోని రొంపల్లి పంచాయతీ చినకోనేల గ్రామంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఈ గ్రామంలో జ్వర పీడితులు అధికంగా ఉన్నారు. గ్రామానికి చెందిన చిన్నారి విజయనగరం గోశాల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందింది. దీంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన సార కొత్తయ్య, నీతమ్మ దంపతులనాలుగు నెలల చిన్నారికి జ్వరం రావడంతో విజయనగరం గోశాల ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతి చెందింది. ఈ గ్రామానికి చెందిన సోముల చిన్నమ్మ, బూరుగ గ్రామానికి చెందిన సోమల జేర్సి, సోమేల శంకరరావు గజపతినగరం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే సోమల ఆదయ్య, గణేశ్, సోముల చిన్నారావు ఎస్.కోట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం భీమవరం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినప్పటికీ జ్వరాలు తగ్గకపోవడంతో వీరంతా ఆస్పత్రుల్లో చేరారు. వీరితో పాటు చినకోనెల, బూరిగ గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్త బూరిగ సూరమ్మ, కొటపర్తి సన్యాసిరావు, కొటపర్తి రవి, కొటపర్తి సుప్రియ, చంపి శిరిషా జ్వరాలతో బాధపడుతున్నారు.

# గూడూరులో భారీ వర్షం

## పెంచికలపాడు వక్కెర వాగుపై పొంగి ప్రవహిస్తున్న వరద నీరు

## పొంగి పొర్లిన వక్కెర వాగు



గూడూరు,ఆఆగస్టు 12(సందేశం టైమ్స్): మండలంలో తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో వంకలు, వాగులు పొంగి పొర్లాయి. గత రెండు, మూడు రోజులుగా మండలంలో భారీ వర్షాలు కురవడంతోపాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వంకలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. రెండు రోజులు క్రితం పెంచికలపాడు దగ్గర ఉన్న బ్రిడ్జిపై వరద వచ్చి చేరింది. ఉదయం బ్రిడ్జిపై వరద రావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. అలాగే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పెంచికలపాడు బ్రిడ్జి ఎత్తును పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.ఓర్వకల్లు: ఓర్వకల్లు మండలంలో తెల్లవారుజామున వర్షం దంచి కొట్టింది. దీంతో వాగులు, వంకలు, చెరు వులు, చెక్‌డ్యాంలు నీటితో పొంగి పొర్లుతున్నాయి. ఓర్వకల్లు సమీపంలోని కుందూ వాగు నీటితో కళకళలాడుతోంది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అయకట్టంతా అయ్యోమయం




**• ఇప్పుడే ఇస్తే సంక్రాంతి తర్వాత ఇక్కట్లు**

**•జాగ్రత్తపడుతున్న అధికారులు**

**• కాలువలకు నీటి సరఫరా పరిమాణం తగ్గుతుండటంపై రైతుల్లో ఆందోళన**

**• వెంటనే పెంచాలని డిమాండ్**

**•స్పష్టత ఇవ్వలేకపోతున్న అధికారులు**

ఆగస్టు 12(సందేశం టైమ్స్):ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది సాగర్ నీటి సరఫరాపై గందరగోళ పరిస్థితి నెలకొంది. కృష్ణమ్మ పరవళ్లతో డ్యామ్‌లు నిండటంతో నీటి సరఫరాకు ఢోకా ఉండదన్న ఆనందంతో పంటల సాగుకు ఉపక్రమించిన రైతుల్లో ఇప్పుడు ఆందోళన వ్యక్తమవుతోంది. కాలువల్లో నీటి సరఫరా హెచ్చు, తగ్గులు ఇందుకు కారణమయ్యాయి. నీటి సరఫరాను పర్యవేక్షించే జలవనరులశాఖ అధికారుల్లోనూ అయోమయ పరిస్థితి కనిపిస్తోంది. డ్యామ్‌కు వరదనీరు భారీగా వస్తూ గేట్లు ఎత్తి సముద్రానికి వదిలే సమయంలో కాలువలకు ఇచ్చే నీటిని వరద నీరుగానే కేఆర్ఎంబీ, తెలంగాణ ప్రభుత్వాలు గుర్తిస్తాయి. అలాకాకుండా డ్యామ్ గేట్ల మూసివేత అనంతరం ప్రత్యేకంగా కాలువల ద్వారా ఇచ్చే నీటిని ఆ సీజన్ అధికారిక కోటా కిందనే పరిగణిస్తారు. దీంతో ముందుగానే నీరిస్తే వాటా మేరకు పూర్తయి సంక్రాంతి తర్వాత అవసరానికి సరిపడా రాక అవస్థలు పడాల్సి వస్తుందని అధికారులు జాగ్రత్త పడుతున్నారు. ఉత్సాహంగా సాగుకు ఉపక్రమించిన రైతులు మాత్రం కాలువలకు సరఫరా తగ్గడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కాలువల పరిధిలో ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల్లోని 11 లక్షల ఎకరాల ఆయకట్టులో సాగు, రెండు ఉమ్మడి జిల్లాల్లో తాగునీటి అవసరాలకు 132 టీఎంసీల నీరు కేటాయింపు ఉంది. అందులో 4.34 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా 57 టీఎంసీలు (44శాతం) వినియోగించుకోవాలి. ఈ కేటాయింపులు దశాబ్దాల క్రితం చేశారు. దీంతో వాటా ప్రకారం ఉమ్మడి జిల్లాకు 57టీఎంసీల నీరు సరిపోవడం లేదు. దాదాపు 70టీఎంసీలపైన అవసరమవుతోంది. అది కూడా పుష్కలంగా వర్షాలు కురిసి, నీటి వాడకం తక్కువగా ఉండే ఆరుతడి పంటల్లో మొక్కజొన్న, పొగాకు వేస్తేనే. లేకపోతే 70 టీఎంసీల కన్నా ఎక్కువే అవసరమవుతుంది. వర్షాలు లేక బెట్టవాతావరణం నెలకొన్నప్పుడు, ఎగువన ఉన్న పల్నాడు జిల్లాలో రెండో పంట సాగు చేస్తే సంక్రాంతి తర్వాత ఉమ్మడి ప్రకాశంలో నీటి ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. గత ఏడాది కూడా ఇలాంటి అనుభవం ఎదురైంది. ఆ సీజన్‌లో కూడా ముందుగానే నీరు ఇవ్వడంతో రైతులు సాగు చేపట్టగా ఫిబ్రవరి, మార్చిలలో డ్యామ్‌లో నీరు లేక అవస్థలు పడాల్సి వచ్చింది. ఈనేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది సాగుకు సెప్టెంబరు 1నుంచి నీటిని ఇవ్వాలని అంతకు పక్షంరోజుల ముందు తాగునీటికి ఇవ్వాలని జిల్లా అధికారులు సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించారు. ఆ ప్రకారమే ప్రణాళిక రూపొందించుకోవాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా యంత్రాంగానికి సూచనలు వచ్చాయి. అందుకు వీలుగా వేసవిలో తాగుకు ఇక్కట్లు పడకుండా జూన్‌లో ఒకసారి నీటిని కూడా ఇచ్చారు.

**అనూహ్యంగా ముందస్తుగానే కాలువలకు నీరు**

ఈ ఏడాది కృష్ణానదికి మరింత ముందుగా వరదలు వచ్చాయి. జూలై తొలిపక్షంలోనే డ్యామ్‌లకు భారీగా వరద నీరు రావడం ప్రారంభమైంది. దీంతో జూలై ఆఖరులోపే సాగర్ డ్యామ్ గేట్లను కూడా ఎత్తేశారు. కాలువలకు కూడా నీటిని వదిలారు. తదనుగుణంగా జిల్లాకు జూలై ఆఖరుకు నీరు వచ్చింది. అదేసమయంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాకు వస్తుండటంతో పూర్తి స్థాయిలో కాలువలకు నీటిని సరఫరా చేశారు.

**ఒక్కసారిగా కాలువల్లో తగ్గిన సరఫరా**

కృష్ణమ్మ పరవళ్లు, డ్యామ్‌లకు భారీగా వరద నీరు రావడాన్ని గుర్తించిన ఆయకట్టు రైతులు అందుబాటులో ఉన్న బోర్లు, చెరువులు, బావుల కింద వరి నార్లు పోశారు. కాలువల నీరు రావడంతోనే నాట్లకు కూడా ఉపక్రమించారు. ఈ తరుణంలో వారం తిరక్కుండానే సాగర్ కాలువలకు ఒక్కసారిగా నీటి సరఫరా తగ్గిపోయింది. జూలై ఆఖరులో జిల్లా సరిహద్దు 85/3 వద్ద దాదాపు 3వేల క్యూసెక్కుల నీరు సరఫరా కాగా, ప్రస్తుతం 800 క్యూసెక్కులకు పడిపోయింది.

**ఎందుకు తగ్గించారంటే..**

డ్యామ్‌కు వరద నీరు భారీగా వస్తూ గేట్లు ఎత్తి సముద్రానికి వదిలే సమయంలో కాలువలకు ఇచ్చే నీటిని కూడా వరద నీరుగానే కేఆర్ఎంబీ, తెలంగాణ ప్రభుత్వాలు గుర్తిస్తాయి. అలా కాకుండా డ్యామ్ గేట్లు మూసివేత సమయంలో డ్యామ్ నిండా నీరు ఉన్నా కాలువలకు ప్రత్యేకంగా ఇచ్చే నీటిని ఆ సీజన్ అధికారిక కోటా కిందనే పరిగణిస్తారని తేలింది. వారం క్రితం డ్యామ్‌గేట్లు మూసివేయగా అప్పటి నుంచి ఇచ్చే నీటిని అధికారిక కోటా కింద లెక్కిస్తే ముందుగానే వాడకం కోటా పూర్తవుతుంది. అదే జరిగితే సంక్రాంతి తర్వాత ఇక్కట్లు పడాల్సి వస్తుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

## పంటలపై కొనసాగుతున్న ఏనుగుల దాడులు

కల్లూరు, ఆగస్టు 12(సందేశం టైమ్స్):పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని దేవళంపేట, కమ్మపల్లి పంచాయతీలో ఆదివారం రాత్రి ఏనుగుల గుంపు దాడులతో పంటలకు అపారనష్టం వాటిల్లింది. ముందుగా తూర్పు విభాగం అటవీ ప్రాంతంలోని చింతలవంక నుంచి బయలుదేరిన 16 ఏనుగుల గుంపు దేవళంపేట పంచాయతీ కుమ్మరపల్లి వద్దకు చేరుకున్నాయి. గ్రామంలోని రైతు రవికి చెందిన కొబ్బరిచెట్లను ఏనుగులు ధ్వంసం చేశాయి. అక్కడి నుంచి హంద్రీ-నీవా కాలువ మార్గంలో గెండేవారిపల్లి వద్దకు చేరుకున్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా కమ్మపల్లి పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లి సమీపానికి చేరుకున్నాయి. గ్రామంలోని రైతులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామిరెడ్డి, నరసింహారెడ్డి, హైమావతి, వెంకటరెడ్డికి చెందిన మామిడి, కొబ్బరి, అరటి, పనస, వేరుశనగ, వంకాయ పంటలను ధ్వంసం చేశాయి. దేశిరెడ్డిగారిపల్లిలోని రైతులు



**ఏనుగుల దాడిలో ధ్వంసమైన మామిడిచెట్టు, కొబ్బరిచెట్లను ధ్వంసం చేసిన ఏనుగులు**

జయచంద్రారెడ్డి, జగదీష‌రెడ్డి, రవీంద్రారెడ్డికి చెందిన వరి, అరటి, మామిడిచెట్లను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. అక్కడి నుంచి వచ్చిన మార్గంలోనే అడవిలోని బోడబండ వద్దకు చేరుకున్నాయి. సోమవారం పగలంతా ఏనుగుల గుంపు బోడబండ వద్ద తిష్ట వేసినట్లు ఎఫ్ఎసవో మహమ్మద్ షఫీ, ఎఫ్‌బీవో మధు తెలిపారు.

## మూతపడిన ఇంటికి రూ.28438 కరెంటు బిల్లు?

వెదురుకుప్పం, ఆగస్టు 12(సందేశం టైమ్స్) మూతపడిన ఇంటికి ఏకంగా నెలకు రూ.28438 కరెంటు బిల్లు వచ్చింది. ఈ ఘటన కార్వేటినగరం మండలంలో వెలుగు చూసింది. మండలంలోని టీకేఎంపేట గ్రామ పంచాయతీ ఎగువ రాజులకండ్రిగ గ్రామంలో ఓ ఇంటికి సర్వీసు నెంబరు-5634321000288తో ఉంది. ఆ ఇంటి యజమాని పేరు ఎన్.సుబ్బమ్మ. ఆమె కొన్నేళ్ల కిందటే చనిపోయింది. ఆమె వారసుడు దామోదరరాజు బెంగళూరులో స్థిరపడ్డారు. ఈ ఇంటిని ఆయన మూతవేసి ఉన్నారు. ఈ ఇంటి విద్యుత్ బిల్లును పక్కింట్లో ఉన్న బంధువు వద్ద నెలనెలా ఇస్తారు. ఈ విధంగా 3.6.2025 నుంచి 3.7.2025వ తేదీ వరకు రూ.64 విద్యుత్ బిల్లు వచ్చిందని, మిగులుగా రూ.172 ఉందని చూపించారు. వినియోగించిన విద్యుత్ యూనిట్లు శూన్యంగా ఉంది. అయితే 3.7.2025 నుంచి 3.8.2025 తేదీవరకు అదే సర్వీసులో 3030 యూనిట్లు వినియోగించారని, దానికోసం రూ.28438 బిల్లు చెల్లించాలని, దీనిలో మిగులుగా ఉన్న రూ.172 తగ్గించి రూ.28266 కట్టాలని విద్యుత్ బిల్లు వచ్చింది. దీన్నిచూసిన వారంతా షాకయ్యారు. ఈ విషయం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఏం జరిగిందనేది విద్యుత్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది.

## కెరటాంలో వ్యక్తి హత్య?

బొండపల్లి, ఆగస్టు 12(సందేశం టైమ్స్)మండలంలోని కెరటాం గ్రామంలో నెడుగట్టి అప్పలకృష్ణ(45) మృతిచెందాడు. కుటుంబీకులు మద్యం అతిగా తాగడం వల్ల మృతిచెందాడని వారి మత సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. మృతుని భార్య రాజు, మేన ల్లుడు నారపాటి సాయి హత్య చేసి ఉంటారని మృతు డి బంధువు పిల్లి సురేష్ రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్ఐ యు.మహేష్, తహసీల్దార్ డి.రాజేశ్వరరావుల సమక్షంలో గజపతినగరం ప్రభుత్వ వైద్యాధికారి రామకృష్ణరాజు సోమవారం మృతిదేహాన్ని వెలికితీసి అక్కడికక్కడే పోస్టుమార్టం నిర్వహిం చారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐను వివరణ కోరగా..




మృతుడు భార్య రాజుకు, సాయికి సన్నిహి త సంబంధం ఉందని, పలుమార్లు అప్పలకృష్ణ, సాయి మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయని చెప్పారు. ఈనేపథ్యంలో సన్నిహిత సంబంధమే హత్యకు కారణ మని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశా మని తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు నిర్వహిస్తామన్నారు.

## ఎందుకో ఏమో.. పెళ్లి పీట లెక్కకుండానే వరుడు జంప్..




ఏలూరు, ఆగస్టు 12(సందేశం టైమ్స్)బాయ్ ఫ్రెండ్స్ చేత అగ్ని సాక్షిగా తాళికట్టిన భర్తలను భార్యలు అత్యంత దారుణంగా అంతమొందిస్తున్నారు. ఈ తరహా ఘటనలు ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా చోటు చేసుకుంటున్నాయి. అయితే బాయ్ ఫ్రెండ్స్‌తో భార్యలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన భర్తలు సైతం కీలక నిర్ణయం తీసుకుంటున్నారు. భర్తే దగ్గర ఉండి మరి.. భార్యకు బాయ్ ఫ్రెండ్స్‌తో వివాహం జరిపిస్తున్నారు. ఇక భర్తను వదిలి బాయ్ ఫ్రెండ్స్‌తో భార్యలు వెళ్లిపోతున్న ఘటనలు కూడా ఉన్నాయి.%అంతేకాదు.. ఆ తర్వాత సదరు భర్తలు.. ప్రియుడితో కలిసి తనను హత్య చేయలేదంటూ పెద్ద పార్టీలు చేసుకుంటున్న భర్తలు ఖుషీ ఖుషీ అవుతున్న కథనాలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అలాంటి వేళ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని దేవరపల్లి గ్రామంలో పెళ్లి పీటలు ఎక్కకుండానే వరుడు పారిపోయాడు. దీంతో వధువుతోపాటు ఆమె తరఫు బంధువులు పోలీసులను ఆశ్రయించారు.

దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన సత్యనారాయణకు గోపాలపురం మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిపించాలని ఇరు కుటుంబాల పెద్దలు నిర్ణయించారు. అందుకు ముహూర్తం సైతం ఖరారు చేశారు. ఆ ఘడియలు రానే వచ్చాయి. వివాహానికి వధువు ముస్తాబు అయింది. ఆమె కుటుంబ సభ్యులు పెళ్లికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశారు. భోజనాలతోపాటు విందు, వినోద కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశారు. ఇంతలో ఏమైందో ఏమో.. పెళ్లికొడుకు విడిది ఇంటిలో కనిపించకుండా పోయాడు. ఈ విషయాన్ని గమనించిన వధువు తరఫు బంధువులు.. వరుడి కుటుంబ సభ్యులోపాటు బంధువులను నిలదీశారు. దీంతో వారు సైతం వరుడు విషయం తమకు తెలియదంటూ చేతులెత్తేశారు. ఆ క్రమంలో దేవరపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు వధువు తరఫు బంధువులు చేరుకున్నారు. అనంతరం వారంతా వివాహానికి సంబంధించిన ఫ్లెక్సీలు చేత పట్టి.. వరుడిని అరెస్ట్ చేయాలంటూ వధువు బంధువులు ఆందోళన చేపట్టారు. అనంతరం వరుడిపై పోలీసులకు వధువు తరపు బంధువులు ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో వరుడు తల్లిదండ్రులను పోలీసులు అదుపులోకి తీసుకుని

## వేరుశనగ క్వింటం రూ.6,988



ఆదోని అగ్రికల్చర్,ఆగస్టు 12(సందేశం టైమ్స్) వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ ధరలు సోమవారం క్వింటం గరిష్ఠంగా రూ.6,988 పలికింది. బోరు బావులు, కాలువల కింద సాగిన వేరుశనగ దిగుబడి చేతికందడంతో రైతులు విక్రయానికి తీసుకొస్తున్నారు. ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండడంతో కల్లాలలో ఆరబెట్టకుండా నేరుగా వేరుశనగను మార్కెట్‌కు తరలిస్తున్నారు. కాగా ఆదోని మార్కెట్‌కు 3,625 బస్తాల వేరుశనగ విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.3,266, గరిష్ఠ ధర రూ.6,988, సగటున ధర రూ.6,491 చొప్పున పలికింది

# తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వర్షం.. నిండుకుండల్లా ప్రాజెక్టులు




హైదరాబాద్, కర్నూలు, ఆగస్టు 12(సందేశం టైమ్స్) తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. వరద నీరు పొటెత్తుతుండటంతో పలు ప్రాజెక్ట్‌ల గేట్లు తెరిచారు. హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ ప్రాజెక్టుల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది. హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద ఉధృతి పెరిగింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 1800 క్యూసెక్కులు నీటికి చేరుకుంది. ఐదు గేట్ల ద్వారా మూడు అడుగుల మేర నీటిని కిందకు అధికారులు విడుదల చేశారు. మూసీకి వరద ప్రవాహం పెరగటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. బండ్లగూడ జాగిర్, బాపూ ఘాట్, జియాగూడ, పురానాఫూల్, చాదర్‌ఘట్, గోల్నాక, ముసరాంబాగ్ పరివాహక ప్రాంతాల్లో అలర్ట్ కొనసాగుతోంది.

# మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్‌పై కేసులు : సీఐ దేవయ్య




తాండూర్, ఆగస్టు 12(సందేశం టైమ్స్):మైనర్లు బైకులు నడిపితే వారిపై, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా జరిమానాలు కూడా విధిస్తామని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య తెలిపారు. తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈమధ్య కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా మైనర్ బాలురు ఉంటున్నారని అన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఇది వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అన్నారు. %మైనర్లు బైకులు నడిపితే, వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులపైనా కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. ఈ విషయంపై తాండూర్ సర్కిల్ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపడతామని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ సౌజన్య ఉన్నారు.

# హెచ్‌సీఏలో నిబంధనలకు విరుద్ధంగా సెలెక్షన్ కమిటీ సభ్యుల నియామకం


హైదరాబాద్,ఆగస్టు 12(సందేశం టైమ్స్) హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిబంధనలకు విరుద్ధంగా సీనియర్, జూనియర్ సెలెక్షన్ కమిటీ సభ్యుల నియామకం జరిగిందని సీఐడీ అదనపు డీజీపీ, విజిలెన్స్ డీజీలకు సోమవారం తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్ ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ సెలెక్షన్ కమిటీలో సభ్యులుగా ఉండాలంటే కనీసంగా ఏడు టెస్టు మ్యాచ్‌లు లేదా.. 30 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు లేదా పది అంతర్జాతీయ, 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలన్నారు. ఈ కమిటీ సభ్యుడు కావడానికి కనీసం ఐదేళ్ల ముందు రిటైర్ అయి ఉండాలని పేర్కొన్నారు. కమిటీలో ఎస్పీ సింగ్, ఆకాష్ బండారి మినహా మిగిలిన ఎవరికీ అర్హత లేదని, చైర్ పర్సన్‌కు సైతం అర్హత లేదని తెలిపారు. జూనియర్ సెలక్షన్ కమిటీలోనూ సుదీప్ త్యాగి, అరవింద్ శెట్టి మినహా మిగిలిన నియామకాలు నిబంధనలు విరుద్ధంగా జరిగాయని ఫిర్యాదులో ఫహీమ్ పేర్కొన్నారు.

# వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యం రైతు కుటుంబానికి శాపం



గద్వాలఆగస్టు 12(సందేశం టైమ్స్): రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ రైతు కుటుంబాలకు కోసం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం రైతుల దరి చేరకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. భూమిని సాగు చేసే ప్రతి రైతుకు సెంటు భూమి ఉన్నా అతను ఏ కారణం చేతనైన మృతి చెందినా వారి కుటుంబం రోడ్డున పడకూడదనే మంచి ఆలోచనతో కేసీఆర్ రైతు బీమా పథకం ప్రవేశ పెడితే కొందరి వ్యవసాయవిస్తరణ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు మరణించిన రైతు బీమా రాకపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు రైతు బీమా ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ సోమవారం భర్త పోయిన దుఃఖంలో ఉన్న ఓ మహిళ తన ముగ్గురు ఆడపిల్లలను వెంట తీసుకొని తమకు న్యా యం చేయాలంటూ కలెక్టర్ సంతోష్‌ను వేడుకుంది. %వివరాల్లోకి వెళితే అయి జ మండలం తూంకుంట గ్రామానికి చెందిన కుర్వ డోలు పరశు రాము డు(31) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత నెల 20వ తేదీన అనారోగ్య కారణాల రీత్యా ఆయన కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దహన సంస్కారాలు పూర్తైనా తర్వాత అయిజ మండల వ్యవసాయవిస్తరణ అధికారికి బీమా పొందడం కోసం సమాచారం అందించారు.అయితే అధికారి విచారణ చేస్తామని చెప్పినట్లు బాధిత కుటుంబం చెప్పారు. కొన్ని రోజుల తర్వాత వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు భార్య శారదమ్మకు మీ భర్తకు బీమా వర్తించదు అని చెప్పడంతో ఆ కుటుంబం షాక్‌కు గురయ్యారు. రైతు భార్య నా భర్త పట్టాదార్ పాస్‌బుక్ (%ఌ%02050070216, ఖాతా నెంబర్ 357)నుంచి రైతు బంధు లబ్ధిపొందుతున్నట్లు చెప్పారు. రైతు బంధు కోసం బ్యాంక్‌ఖాతా ఇచ్చినప్పుడు, రైతు బీమాకు కూడా తన భర్త దరఖాస్తు చేశాడని ఆమె చెబుతున్నారు. అయితే వ్యవసాయ విస్తరణ అధికారి మాత్రం రైతు, రైతు బీమాకు దరఖాస్తు చేయలేదని చెబుతున్నాడని బాధిత కుటుంబం వాపోతుంది. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి మీరు రైతు బీమాకు దరఖాస్తు చేయలేదు కాబట్టి రైతు బీమ రావడం లేదని చెబుతున్నట్లు కుటుంబ సభ్యులు వాపోయారు.

# టెన్త్‌లో 20 శాతం ఇంటర్నల్స్ యథాతథం



హైదరాబాద్,ఆగస్టు 12(సందేశం టైమ్స్) పదోతరగతిలో ఇప్పటివరకు కొనసాగుతున్న ఇంటర్నల్ మార్కులను ఈ విద్యా సంవత్సరంలోనూ యధావిధిగా కొనసాగించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. కొన్నేళ్లుగా పదో తరగతిలో 20ఌ ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగుతుండగా, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యార్థులకు పూర్తిమార్కులు కేటాయిస్తున్నాయన్న ఆరోపణలొచ్చాయి. దీంతో ఈ విద్యా సంవత్సరం ఇంటర్నల్ మార్కులు తొలగించనున్నట్లు గతంలో ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు.

# ఔటర్ రాబడి హైస్పీడ్



**<u>టోల్ సంస్థకు సగటుననెలకు రూ.70 కోట్ల వసూళ్లు</u>**

**<u>ఈ ఏడాది తొలి ఆరు నెలల్లోనేసమకూరిన రాబడి రూ.414కోట్లు</u>**

**<u>ఔటర్ నిర్వహణ, టోల్ వసూలు హక్కును 7,380 కోట్లకే 30 ఏళ్ల లీజుకిచ్చిన గత సర్కారు</u>**

హైదరాబాద్ సిటీ,ఆగస్టు 12(సందేశం టైమ్స్) హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాలు వేగంగా దూసుకెళ్తున్నట్టే.. టోల్ ఆదాయం కూడా వేగంగా పెరుగుతోంది. రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాలు, ఏటా టోల్ పెంపుతో.. ఔటర్‌ను లీజుకు దక్కించుకున్న ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు మరింత రాబడి సమకూరుతోంది. ప్రస్తుతం ఆదాయం నెలకు రూ. 70కోట్లు దాటింది. 2024 సంవత్సరంలో ఔటర్‌పై టోల్ వసూళ్ల ద్వారా రూ. 764కోట్ల ఆదాయంరాగా.. ఈ ఏడాది 6 నెలలకే రూ. 414 కోట్లు రావడం గమనార్హం. దేశవ్యాప్తంగా 17 జాతీయ, రాష్ట్రీయ రహదారులపై ఐఆర్‌బీ సంస్థ టోల్ నిర్వహణ చేపడుతుండగా.. అందులో అత్యధికంగా ఆదాయం వచ్చేవాటిలో ఔటర్ రింగ్ రోడ్డు ఒకటని తెలిసింది. హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర నిర్మించిన ఔటర్ రింగ్‌రోడ్డును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించిన విషయం తెలిసిందే. అది కూడా ఏకంగా 30 ఏళ్ల పాటు టోల్ వసూళ్ల హక్కును రూ. 7,380కోట్లకే ధారాదత్తం చేసింది. 2023 ఆగస్టు 11న అర్ధరాత్రి నుంచి ఔటర్ రింగ్ రోడ్డును ఐఆర్‌బీ ఆధీనంలోకి తీసుకుంది. ఔటర్‌ను దాటి మరీ హైదరాబాద్ విస్తరిస్తుండడం, ఔటర్ వెంట బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీలు వెలుస్తుండటంతో.. ఔటర్‌కు డిమాండ్ మరింతగా పెరుగుతోంది. ప్రస్తుతం రోజుకు 2లక్షల వాహనాలు తిరుగుతున్నట్టు అంచనా. భవిష్యత్తులో వాహనాల సంఖ్య, టోల్ వసూళ్లు భారీగా పెరగనున్నాయి.

# యూరియా ఏదయా?



ఆగస్టు 12(సందేశం టైమ్స్):ఆసిఫాబాద్ జిల్లా రైతాంగాన్ని యూరియా కొరత వేధిస్తున్నది. తమకు కావాల్సిన ఎరువుల బ్యాగుల కోసం పీఏసీఎస్ కేంద్రాల వద్ద నిత్యం బారులు తీరాల్సి వస్తున్నది. ఉదయం ఏడింటికే కేంద్రాల వద్దకు చేరుకొని గంటల తరబడి పడిగాపులుకాయాల్సిన దుస్థితి నెలకొంది. ఎకరాలతో సంబంధం లేకుండా ఒక్కొక్కరికీ ఒకటీ.. రెండు బ్యాగులకు మించి ఇవ్వకపోవడంతో.. అవి ఎటూ సరిపోక వారంతా ఆందోళనకు గురికావాల్సి వస్తున్నది. %పక్కదారి పట్టించి.. అధిక ధరలకు విక్రయించి..

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సుమారు 4.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాగా, 60 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కానీ రైతుల అవసరానికి తగ్గట్లుగా యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమవుతున్నారు. జిల్లాలో 18 ఆగ్రోసెంటర్లు, డీసీఎంఎస్ సెంటర్లు 25, పీఏసీఎస్‌లు 12, హాకా కేంద్రాలు 12, రైతు ఫార్మర్ సొసైటీలు 4 ఉన్నాయి.ఇప్పటి వరకు సుమారు 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరినట్లు తెలుస్తోంది. రైతులకు సబ్సిడీపై యూరియా అందించే హాకా కేంద్రాల నిర్వాహకులే ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు కావడంతో జిల్లాకు వచ్చిన మెజార్టీ సబ్సిడీ యూరియా ఫర్టిలైజర్ దుకాణాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.


# నులి పురుగుల మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలి




తంగళ్లపల్లి,ఆగస్టు 12(సందేశం టైమ్స్) పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రను ఇవ్వాలని ఆదేశించారు. మాత్రను అందించి నమిలి మింగేలా చూడాలన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలందరికి నులి పురుగుల మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 18 వ తేదిన మ్యాప్ డే రోజు మిగిలిపోయిన పిల్లలందరికి అందించాలని ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి సూచించారు. మాత్రల ఆవశ్యకత తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రజిత, తంగళ్లపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి దీప్తి, పాఠశాల హెచ్‌ఎం శంకర్ నారాయణ, ఏఎన్‌ఎంలు ప్రమీల, జ్యోతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# క్రీడావార్తలు



## క్రీడా బిల్లుకు గ్రీన్ సిగ్నల్




న్యూఢిల్లీ : జాతీయ క్రీడా పరిపాలన బిల్లు (ఎన్ఎస్‌జీబీ)ను లోక్‌సభ సోమవారం ఆమోదించింది. స్వాతంత్ర్యం తర్వాత దేశ క్రీడా రంగంలో తీసుకొచ్చిన ఏకైక అతి పెద్ద సంస్కరణగా ఈ బిల్లును కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య అభివర్ణించారు. బిహార్‌లో ఎన్నికల జాబితాలో సవరణలపై ప్రతిపక్షం వ్యక్తంజేస్తున్న నిరసనల మధ్యే క్రీడా బిల్లును సభ ఆమోదించడం గమనార్హం. అలాగే జాతీయ డోపింగ్ నిరోధక (ఎన్ఏడీ) సవరణ బిల్లుకూ లోక్‌సభ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 'స్వాతంత్ర్యం వచ్చాక క్రీడల్లో చేపట్టిన అతి పెద్ద సంస్కరణ ఈ బిల్లు. క్రీడా సమాఖ్యలలో జవాబుదారీతనం, అథ్లెట్లకు న్యాయం చేకూర్చడంతోపాటు ఉత్తమ పరిపాలనను ఈ బిల్లు అందిస్తుంది' అని విపక్ష సభ్యుల నినాదాల మధ్య మాండవ్య ప్రకటించారు. బిహార్ ఎన్నికల జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయం ముట్టడికి వెళ్లిన నేపథ్యంలో.. లోక్‌సభలో క్రీడా బిల్లు ఆమోదం సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతలెవరూ లేరు. అయితే తర్వాత ఇద్దరు విపక్ష ఎంపీలు బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ తమ మద్దతు తెలిపారు. నిరసన కార్యక్రమం తర్వాత సభలో ప్రవేశించిన విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళ పరిస్థితుల మధ్యనే 'వాయిస్ ఓటు'తో క్రీడా బిల్లును సభ ఆమోదించింది.అంతకుముందు..క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ క్రీడా పరిపాలన బిల్లును పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపాలని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాను కోరారు. ఈ బిల్లును ప్యానెల్ కూలంకషంగా పరిశీలించడంతోపాటు చర్చించిన అనంతరమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని అభిప్రాయపడ్డారు. అయితే దేశ క్రీడా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతోపాటు 2036 ఒలింపిక్స్ నిర్వహణకు ప్రయత్నిస్తున్న తరుణంలో ప్రపంచ స్థాయి క్రీడా సంస్కృతిని ప్రవేశపెట్టేందుకు ఈ రెండు బిల్లులు ఎంతో కీలకమైనవని మాండవ్య చెప్పారు. 'దేశ క్రీడా రంగంలో సంస్కరణలకోసం 1975 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1985లో మేం తొలి ముసాయిదా బిల్లు ప్రవేశపెట్టాం. కానీ వ్యక్తిగత లబ్ధికోసం క్రీడలను కూడా రాజకీయం చేశారు. ఈ బిల్లును ముందుకు తెచ్చేందుకు గతంలో క్రీడా మంత్రులు ప్రయత్నించారు. కానీ సఫలం కాలేకపోయారు' అని మాండవ్య వివరించారు.

## రితికకు స్వర్ణం



బ్యాంకాక్: ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప అండర్-22 విభాగంలో చివరి రోజు భారత్ స్వర్ణ పతకం అందుకుంది. సోమవారం జరిగిన మహిళల 80ం కిలోల ఫైనల్లో కజకిస్థాన్ బాక్సర్ అసెల్ టొక్టాసిన్‌ను ఓడించిన రితిక విజేతగా నిలిచింది. యాత్రీ పటేల్ (57 కిలోలు), ప్రియ (60 కిలోలు) తుదిపోరులో ఓటమితో రజత పతకాలతో సరిపెట్టుకున్నారు. అలాగే ఫైనల్లో ఓడిన నీరజ్ (75 కిలోలు), ఇషాన్ (90ం కిలోలు) కూడా రజత పతకాలతో వెనుదిరిగారు.

## స్నేహిత్‌కు కాంస్యం




వడోదర: జాతీయ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్ టోర్నీలో ఎస్ఎఫ్ఆర్ స్నేహిత్ పతకం దక్కించుకున్నాడు. సోమవారం జరిగిన సింగిల్స్ సెమీస్‌లో స్నేహిత్ 9-11, 12-14, 12-10, 10-12, 9-11తో రోనిత్ చేతిలో ఓటమిపాలై కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. కాగా సింగిల్స్ టైటిల్‌ను మానుష్ షా గెలిచాడు.

## అడ్డంకులను అధిగమిస్తాం



ముంబై: ఈ ఏడాది భారత్, శ్రీలంకల్లో ప్రతిష్ఠాత్మక మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగబోతోంది. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 2 వరకు జరిగే ఈ టోర్నీ 50 రోజుల కౌంట్‌డౌన్‌తో పాటు ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఇందులో ఐసీసీ అధ్యక్షుడు జైషా, సీవోవో సంజోగ్ గుప్తా, బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా, మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, మిథాలీ రాజ్‌తో పాటు భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ పాల్గొన్నారు. అయితే 1973 నుంచి జరుగుతున్న ఈ మెగా టోర్నీలో భారత జట్టు విజేతగా నిలువలేకపోయింది. 2005, 2017లో మాత్రం రన్నర్‌పగా నిలిచింది. అందుకే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కప్‌పై ధీమాను వ్యక్తపరుస్తోంది. 'ఈసారి మాత్రం అన్ని అడ్డంకులను అధిగమించి, భారత అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న కప్‌ను సాధిస్తాం. దేశం కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉంటాం. అలాగే యువరాజ్‌ను చూసి నేనెంతో ప్రేరణ పొందుతా' అని హర్మన్ తెలిపింది.వరల్డ్‌కపలో ఐదు మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వాల్సిన బెంగళూరు చిన్నస్వామి స్టేడియంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. జూన్ 4న అక్కడ జరిగిన తొక్కిసలాట కారణంగా స్టేడియంలో మ్యాచ్‌లపై కర్ణాటక ప్రభుత్వం నిషేధం విధించింది. అయితే అనుమతి కోసం కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందనలేదు. ఒకవేళ అక్కడ మ్యాచ్‌లు జరుగకపోతే వైజాగ్, గువాహటిలకు తరలించే చాన్సుంది. అయితే పాకిస్థాన్‌తో పాటు కొన్ని ఇతర జట్ల మ్యాచ్‌లకు శ్రీలంక కూడా ఆతిథ్యం ఇవ్వనుంది.దేశం కోసం మ్యాచ్‌లను గెలవాలనే కసి ప్రతీ ప్లేయర్‌లో ఉండాలని మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ సూచించాడు. 'చరిత్ర సృష్టించేందుకు మీకిదే అద్భుత అవకాశం. కానీ ఆరంభం నుంచే అంచనాలు పెట్టుకోకుండా పరిస్థితులకు తగ్గట్టు ఆడండి. ఫలితాలు అవే వస్తాయి. మీ అనుభవంపై నమ్మకం పెట్టుకోండి. ఎలాంటి స్థితిలోనైనా దేశం కోసం గెలవాలనే తపనను వీడకండి' అని మహిళా జట్టుకు ఉద్బోధించాడు.

## అర్జున్‌కు డ్రా




చెన్నై: చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నీలో అర్జున్ ఇరిగేసికి మరో డ్రా ఎదురైంది. సోమవారం జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో సహచరుడు ప్రణవ్‌తో అర్జున్ పాయింట్ పంచుకొన్నాడు. తెల్లపావులతో ఆడిన అర్జున్ 78 ఎత్తుల అనంతరం ప్రణవ్‌తో డ్రాకు అంగీకరించాడు. అనీష్ గిరి (నెదర్లాండ్స్)తో కార్తికేయన్ మురళి, అవోండర్ లియాంగ్ (అమెరికా)తో నిహాల్ సరీన్ తన గేమ్‌లను డ్రా చేసుకొన్నారు. కాగా, చాలెంజర్స్‌లో ద్రోణవల్లి హారికకు నాలుగో ఓటమి ఎదురైంది. అభిమన్యు పురానిక్ చేతిలో హారిక, హర్షవర్ధన్ చేతిలో వైశాలి పరాజయం పాలయ్యారు.

## ఆసియా కప్ 2025 టీ20లో శుభ్‌మాన్ గిల్ రీఎంట్రీ.. హార్దిక్ పాండ్యాకు ఛాన్స్ లేదా?




ఆసియా కప్ 2025 టీ20 టోర్నీ దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో టీమిండియాలో ఎవరు రాణిస్తారు? ఎవరు కొత్తగా ఎంట్రీ ఇస్తారనే టాక్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. ఈ క్రమంలోనే యంగ్ స్టార్ శుభ్‌మాన్ గిల్ (%వాష్ట్రబఎఘఅ+అశ్రీశ్రీ%) గురించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వచ్చింది. గిల్ ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఈ ప్రారంభం తర్వాత, అతని కెప్టెన్సీ, అలాగే బ్యాటింగ్‌కి మరింత ఛాన్స్ వచ్చింది.దీంతో రేపటి ఆసియా కప్ 2025లో గిల్, టీ20లో వైస్-కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నందున, గిల్ అతని వైస్ కెప్టెన్?గా ఉంటాడని భావిస్తున్నారు. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, గిల్ టీ20లో ఓపెనర్‌గా ఆడతాడా లేక నెంబర్ 3 స్పాట్‌లో దిగతాడా? ఎందుకంటే, ఇటీవల అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఓపెనింగ్‌లో ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. వీళ్లిద్దరూ టీ20లో బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నారు. మరి గిల్‌ని ఎక్కడ ఫిట్ చేస్తారో చూడాలి.మరోవైపు హార్దిక్ పాండ్యా (%ఝతీఎఅఎ్రఖఅఎఝ%) గత కొన్ని సీజన్లలో మంచి ఫామ్ చూపిస్తున్నాడు. అయితే, 2025 ఆసియా కప్ టీమ్‌లో అతనికి ఎలాంటి ప్రాధాన్యం ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. టీమ్ ఎంపికలు, ప్లేయర్ల ఫిట్‌నెస్, ఫామ్‌ను బట్టి అతనికి చోటు దక్కుతుందో లేదో నిర్ణయించబడుతుంది.హార్దిక్ ఉంటే, టీమ్ బాలన్స్ అవుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే అతను బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సత్తా చాటగలడు. కానీ ఈసారి యువ ఆటగాళ్లు ఎక్కువగా దృష్టిలో ఉన్నారు కాబట్టి, అతని స్థానం విషయంలో పోటీ తీవ్రంగా ఉంటుందని క్రీడా వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో సెలక్షన్ టీమ్ అతని గురించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.ల్ ఇప్పటికే ఒడీఐ టీమ్‌కి వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా మంచి ప్రదర్శన చేశాడు. చాలామంది అతన్ని 2027 ఒడీఐ వరల్డ్ కప్‌కి ఇండియా కెప్టెన్‌గా చూస్తున్నారు. ఇదిలా ఉంటే, ఆస్ట్రేలియాలో ఈ అక్టోబర్‌లో జరిగే మూడు ఒడీఐ మ్యాచ్‌లు కోహ్లీ, రోహిత్‌లకు ఆ ఫార్మాట్‌లో చివరివి కావొచ్చని తెలుస్తోంది. వీళ్లిద్దరూ 2027 వరకూ ఆడాలంటే విజయ్ హజారే ట్రోఫీలో ఆడాలని సెలెక్టర్లు షరతు విధించారట.

## నేను హైదరాబాదీనే



తాను హైదరాబాదీనేనని, తనకు నగరంలో ఇల్లు కూడా ఉందని టీమిండియా దిగ్గజ వికెట్‌కీపర్, 1983 వరల్డ్‌కప్ హీరోల్లో ఒకరైన సయ్యద్ కిర్మాణీ తెలిపాడు. క్రికెట్‌లో తన అనుభవం, నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని భావిస్తే, తనకు అంతకంటే సంతోషం ఇంకేముంటుందన్న ఆయన.. తెలంగాణ రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్నాడు. 'ఆంధ్రజ్యోతి'తో కిర్మాణీ చెప్పిన మరిన్ని విశేషాలు ఆయన మాటల్లోనే..మా విజయం చిరస్మరణీయం 1983లో మేం వన్డే వరల్డ్‌కప్ గెలుస్తామని కలలో కూడా అనుకోలేదు. ఆ విశ్వకప్ భారత క్రికెట్‌కు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులకు గౌరవాన్ని తీసుకొచ్చింది. ఆ విజయం దేశంలో క్రికెట్ రూపురేఖలను సమూలంగా మార్చేసింది. అప్పటివరకు క్రికెట్‌ను ఒక ఆటగానే చూసిన భారతీయులు వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత క్రికెట్‌ను ఒక మతంగా ఆరాధించడం ప్రారంభించారు.సరైన హెల్మెట్లు లేకుండానే..సరైన హెల్మెట్లు, రక్షక కవచాలు లేకుండానే ప్రపంచంలోని మేటి పేస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. మాల్కం మార్షల్, మైకేల్ హోల్డింగ్, ఆండీ రాబర్ట్స్ బంతులు బుల్లెట్లలా దూసుకొచ్చేవి. వారి బౌలింగ్‌లో ఆడడాన్ని ఆస్వాదించేవాడిని కానీ భయపడే వాడిని కాదు. ఎందుకంటే జీవితంలో దేనికి భయపడినా మనం ఓడిపోయినట్టే. యువ క్రికెటర్లకు కూడా నేనిచ్చే సలహా ఒక్కటే. భయం లేకుండా తెగువతో స్వేచ్ఛగా ఆడితే తప్పకుండా కెరీర్‌లో విజయం సాధిస్తారు.

# బిజినెస్



## సుంకాలు లేవంటూ ట్రంప్ ప్రకటన..
## బంగారం ధర మరింత తగ్గనుందా..




%అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియా ఉత్పత్తుల విషయంలో 50 శాతం సుంకాలు విధించనున్నట్లు ఇప్పటికే తెలిపారు. కానీ బంగారంపై మాత్రం ఈ సుంకాలు ఉండవని సోషల్ మీడియా ట్రూత్ వేదికగా వెల్లడించారు. దీంతో గత కొన్ని రోజులుగా కొనసాగిన ఊహాగానాలకు బ్రేక్ పడింది. ఈ వార్త విన్న తర్వాత బంగారం ధరలు పెరుగుతాయని అందరూ భావించారు. కానీ అలా జరగలేదు. బదులుగా బంగారం ధర ఒక్క రోజులోనే 1.6% పడిపోయి, ఔన్స్‌కు %వి%3,350 స్థాయికి చేరుకుంది. ఇది మే 14 తర్వాత అతిపెద్ద క్షీణత అని చెప్పుకోవచ్చు. ఈ గందరగోళం శుక్రవారం యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ జారీ చేసిన ఒక ప్రకటనతో మొదలైంది. స్విట్జర్లాండ్ నుంచి వచ్చే కిలో, 100 ఔన్సుల బంగారు కడ్డీలపై 39% సుంకం విధిస్తామని వాళ్లు చెప్పారు. ఇది స్విట్జర్లాండ్‌కు బిగ్ షాక్ అని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రపంచంలో దాదాపు 70% బంగారాన్ని ఈ దేశమే రిఫైన్ చేస్తుంది. ఈ బంగారం చాలావరకు అమెరికాకు ఇన్వెస్ట్‌మెంట్, ఇండస్ట్రీ ఉపయోగాల కోసం వెళ్తుంది. ఒకవేళ స్విస్ బంగారంపై సుంకాలు పడితే, గ్లోబల్ బులియన్ మార్కెట్‌లో కూడా మార్పు జరిగే అవకాశం ఉంది. ఈ వార్తతో బంగారం ప్రియులు, ఇన్వెస్టర్లు ఒక్కసారిగా ఆందోళనలో పడ్డారు. ట్రంప్ స్వయంగా బంగారంపై సుంకాలు లేవని క్లారిటీ ఇవ్వడంతో ఆ భయాలు పూర్తిగా తొలగిపోయాయి. అయితే సుంకాలు లేవని ట్రంప్ చెప్పినా కూడా బంగారం ధర పెరగలేదు, కానీ డ్రాప్ అయ్యింది. దీనికి కొన్ని కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది బంగారం ధర ఇప్పటికే 27% పెరిగింది. ఇది బిట్‌కాయిన్ గెయిన్స్‌తో సమానం, %ాదూ% 500 ఇండెక్స్‌లోని 9% రిటర్న్‌ను కూడా బీట్ చేసింది. ఇంత భారీ గెయిన్స్ తర్వాత, సుంకాల భయం తొలగిపోయింది కాబట్టి, ఇన్వెస్టర్లు లాభాలను బుక్ చేసుకునేందుకు వెనక్కి తగ్గారు.

## రోజు రూ. 333 సేవ్ చేయండి..
## ఈ పోస్టాఫీస్ స్కీంతో రూ.17 లక్షలు పొందే ఛాన్స్..




మీరు తక్కువ రిస్క్‌తో మంచి రాబడి ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే, పోస్టాఫీస్ స్కీమ్స్ అందుకు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే వీటిలో ఎలాంటి రిస్క్ ఉండదు. మనం ఇన్వెస్ట్ చేసిన మొత్తం గ్యారంటీగా వడ్డీతోసహా తిరిగి వస్తుంది. అలాంటి వాటిలో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ (%=ణ%) స్కీం కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలకు సపోర్ట్ ఇస్తుంది. ఈ పథకంలో రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు రూ.17 లక్షల మొత్తాన్ని సృష్టించవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. పోస్టాఫీస్ %=ణ%లో రోజుకు రూ.333 పొదుపు చేస్తే, నెలకు రూ.10,000 అవుతుంది (రూ.333 %ఇ% 30 రోజులు = రూ.9,990, దాదాపు రూ.10,000). ఈ మొత్తాన్ని 5 సంవత్సరాల పాటు %=ణ% స్కీంలో ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.6 లక్షలు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం ఈ పథకంపై 6.7% వార్షిక వడ్డీ లభిస్తుంది. ఇది త్రైమాసిక కాంపౌండింగ్‌తో లెక్కించబడుతుంది. ఈ వడ్డీ రేటు ప్రకారం, 5 సంవత్సరాల తర్వాత మీకు సుమారు రూ.1.13 లక్షల వడ్డీ లభిస్తుంది, అంటే మొత్తం రూ.7.13 లక్షలు లభిస్తాయి. రూ.12 లక్షలకు చేరుతుంది (రూ.10,000 %ఇ% 120 నెలలు). ఈ 10 సంవత్సరాల కాలంలో, కాంపౌండింగ్ వడ్డీ మీ మొత్తాన్ని రూ.17,08,546కు పెంచుతుంది. అంటే ఈసారి మీకు రూ.5.08 లక్షల వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు 10 సంవత్సరాల్లో రూ.17 లక్షల మొత్తాన్ని దక్కించుకోవచ్చు. పోస్టాఫీస్ %=ణ% పథకం అందరికీ అందుబాటులో ఉండేలా రూపొందించబడింది. ఈ పథకంలో కనీసం రూ.100తో నెలవారీ డిపాజిట్ ప్రారంభించవచ్చు. ఇది ఒక నెలవారీ పొదుపు పథకం. దీనిలో మీరు ప్రతి నెలా స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఈ పథకం ప్రాథమిక మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు, కానీ మీరు దీనిని మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అంటే మొత్తం 10 సంవత్సరాల వరకు పెట్టుబడిని కొనసాగించవచ్చు. అన్ని వయసుల వారు ఈ పథకంలో ఇన్వెస్ట్ చేయవచ్చు.

## గుడ్ న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధరలు..
## కానీ వెండి మాత్రం.




దేశంలో పసిడి ప్రియులకు మళ్లీ గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే ఈరోజు(మంగళవారం) ఉదయం నాటికి పసిడి ధరలు భారీగా పడిపోయాయి. ఈ క్రమంలో బంగారం ధరలు ఆగస్ట్ 12, 2025న గణనీయమైన తగ్గుదలను నమోదు చేశాయి. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 760 తగ్గి రూ. 1,02,420కి చేరుకుంది. %అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,890 వద్ద నిలిచింది. ఈ ధరలు నిన్నటితో పోలిస్తే భారీగా తగ్గాయి. వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉండి, ఢిల్లీలో కిలో(గ్రాము వెండి రూ.1,16,900 స్థాయిలో ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి (1 కిలో) రూ. 1,26,900గా నమోదైంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ. 1,26,900గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,26,900గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,16,900గా నమోదైంది. ఈ ధరలు ఢిల్లీతో పోలిస్తే కొన్ని నగరాల్లో స్వల్ప వ్యత్యాసాలను చూపిస్తున్నాయి. వెండి ధరలు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలో ఢిల్లీ కంటే ఎక్కువగా ఉన్నాయి.

## కనీస నిల్వ నిర్ణయం బ్యాంకుల ఇష్టం



గొజారియా (గుజరాత్): బ్యాంకులకు పొదుపు ఖాతాల కనీస నగదు నిల్వ పరిమితిని నిర్ణయించే స్వేచ్ఛ ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఇది ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ తన పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిని 10,000 నుంచి ఏకంగా రూ.50,000కు పెంచడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గుజరాత్‌లోని గొజారియా గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఓ ఆర్థిక సమ్మిళిత కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మల్హోత్రాను మీడియా వర్గాలు ఇదే విషయంపై ప్రశ్నించాయి. "పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిపై నిర్ణయాన్ని ఆర్‌బీఐ ఆయా బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు కనీస నిల్వను రూ.10,000గా నిర్ణయించగా.. మరికొన్ని రూ.2,000కు పరిమితం చేశాయి. ఈ మధ్యనే కొన్ని బ్యాంకులు పరిమితిని పూర్తిగా ఎత్తివేశాయి. ఇది ఆర్‌బీఐ నియంత్రణలో లేని అంశ"మని మల్హోత్రా సమాధానమిచ్చారు. ఆర్థిక శాఖకు లేఖ రాసిన బీబీడీబీఎం: ఐసీఐసీఐ బ్యాంక్ తాజా నిర్ణయాన్ని బ్యాంక్ బచావ్ దేశ్ బచావ్ మంచ్ (బీబీడీబీఎం) తప్పుపట్టింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలంటూ కేంద్ర ఆర్థిక శాఖకు ఈ సంస్థ లేఖ కూడా రాసింది. ఈ అన్యాయమైన, తిరోగమన నిర్ణయం బ్యాంకింగ్ సేవల సమ్మిళితం, వృద్ధి లక్ష్యాలకు విఘాతమని లేఖలో పేర్కొంది. ప్రభుత్వ బ్యాంకుల్లో కనీస నిల్వ పరిమితి ఎత్తివేత: ఎస్‌బీఐ సహా పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీ).. పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిని ఎత్తివేశాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు వెల్లడించారు. దేశంలో ఆర్థిక సేవలను అందరికీ అందుబాటులో తేవాలన్న లక్ష్యాన్ని ప్రోత్సహించేందుకు కొన్ని పీఎస్‌బీలు ఈ పరిమితిని తగ్గించాయని లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

## ఈక్విటీ ఫండ్లలోకి నిధుల వరద




న్యూఢిల్లీ: జూలై నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పథకాల్లో నికర పెట్టుబడులు సరికొత్త జీవితకాల రికార్డు స్థాయి రూ.42,702 కోట్లకు పెరిగాయి. ఈ జూన్‌లో నమోదైన రూ.23,578 కోట్ల పెట్టుబడులతో పోలిస్తే ఏకంగా 81 శాతం వృద్ధి నమోదైంది. గత నెలలో ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనైన తరుణంలోనూ ఈ విభాగ మ్యూచువల్ ఫండ్ పథకాల్లోకి రికార్డు స్థాయిలో కొత్త పెట్టుబడులు రావడం గమనార్హం. థీమాటిక్, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లలో పెట్టుబడులు గణనీయంగా పెరగడం ఇందుకు ప్రధానంగా దోహదపడింది. కాగా, ఈక్విటీ ఫండ్ పథకాల్లోకి నికర పెట్టుబడులు రావడం వరుసగా ఇది 53వ నెల అని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) సోమవారం తన నివేదికలో వెల్లడించింది. "సుంకాల పోరు నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు పెరిగినప్పటికీ, భారత వృద్ధికి ఢోకా లేదనడానికి ఈక్విటీల్లోకి పెరిగిన నిధుల వరదే నిదర్శనం. దిగివచ్చిన ధరలు (ద్రవ్యోల్బణం), మెరుగైన ద్రవ్య లభ్యత, పెరిగిన కుటుంబ ఆదా వంటి అంశాలు ఇందుకు దోహదపడుతున్నాయ"ని యాంఫీ సీఈఓ వెంకట్ ఎన్ చలసాని అన్నారు. మరిన్ని విషయాలు..మ్యూచువల్ ఫండ్ పథకాల్లోకి క్రమానుగత పెట్టుబడులు (సిప్) సరికొత్త రికార్డు స్థాయికి పెరిగాయి. గత నెలలో ఫండ్ మదుపరులు రూ.28,464 కోట్లు సిప్ చేశారు. అంతక్రితం నెలలో నమోదైన రూ.27,269 కోట్ల సిప్‌లతో పోలిస్తే 4 శాతం అధికం ఇది. ఈ జూన్‌లో డెట్ ఫండ్ల నుంచి నికరంగా రూ.1,711 కోట్లు వెనక్కి తీసుకున్న ఇన్వెస్టర్లు.. జూలైలో ఏకంగా రూ.1.06 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006